

చుక్కల భూములకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గం స్థాయిలో అసైన్ మెంట్ పట్టాలు, చుక్కల భూముల పత్రాలు, అసైన్ మెంట్ భూముల యాజమాన్య శాశ్వత హక్కుల పత్రాలను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ నిరు పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ భూమి పంపిణీ చేశామన్నారు. మండలంలోని లబ్ధిదారులు పాల్గొన్నారు.

తెల్లరాయి 'పంచాయతీ'..!

తెల్లరాయి మాఫియా సజావుగా సరుకు తరలించడానికి సిద్ధమవుతున్నారు.వైసిపిలో తెల్లరాయి కోసం లడాయి పట్టుకున్న ఇద్దరు నేతల మధ్య పంచాయతీ కుదిరినట్లు తెలుస్తోంది. వైసిపి అధిష్టానం సర్దుబాటు చేసి, తెల్లరాయి తరలించుకోడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సైదాపురం వైట్ స్టోన్స్ (ఎన్‌డబ్ల్యుఎస్) గుట్టు బట్టబయలై రచ్చయినవిషయం తెలిసిందే. మీడియాలో కథనాలు రావడంతోపాటు, వైసిపి నేతల మధ్య వివాదం సాగింది. నెల రోజుల నుంచి సైదాపురం తెల్లరాయి మాఫియా ఆగడాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం రూ.500 కోట్ల విలువైన సరుకు యార్డ్‌ల్లో ఉంది. దీనిని చెన్నయ్‌కి తరలించడంతోపాటు, రాయి బయటకు తీసుకోడానికి సన్నాహాలు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే ఆపార్టీ అధిష్టానం వెంకటగిరి, నెల్లూరు నేతలను కూర్చోబెట్టి సర్దుబాట్లు చేశారని తెలుస్తోంది.

- ○ఇద్దరు నేతలకు పంపకాలు
- ○వైసిపి రాష్ట్ర నేతల కీలక నిర్ణయం
- ○కోట్ల రూపాయల తెల్లరాయి స్మగ్లింగ్‌కు సిద్ధం

సైదాపురంలో తెల్లరాయి తరలించడానికి యార్డ్లల్లో సిద్ధంగా ఉన్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సైదాపురం మైనింగ్ మాఫియా తమ వద్ద ఉన్న నిల్వలు ఎలా తరలించాలనే విషయంపై తలలు పట్టుకుంటుంది. మండల పరిధిలోని యార్డ్‌ల్లోనూ, ఫ్యాక్టరీల్లోనూ సుమారు రూ.500 కోట్ల విలువైన తెల్లరాయి నిల్వలున్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి సైదాపురం మండలంలో తెల్లరాయి తరలిపోతున్న విషయం తెలిసిందే. ఐదు నెలల నుంచి చైనాలో రాయికి గిరాకీ పెరిగిన విషయం తెలిసిందే. ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండా నెల తరబడి సైదాపురం నుంచి చెన్నయ్ అక్కడ నుంచి చైనాకు అక్రమంగా తరలిస్తున్నారు. అనధికార లెక్కల ప్రకారం ఇప్పటి వరకు రూ.1000 కోట్ల సరుకు తరలించారు. "ప్రజాశక్తి"తోపాటు ఇతర మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాపితంగా తీవ్ర చర్చ సాగడంతోపాటు, ప్రభుత్వ సహకారంపైనా విమర్శలొచ్చాయి. వైసిపి నేతలతోపాటు, టిడిపి స్థానిక నాయకులు ఈ వ్యవహారంలో ఉన్నారు.

అధికారులు ముడుపులతోపాటు, బెదిరింపులు రావడంతో మౌనంగా ఉండిపోయారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతోపాటు, నెల్లూరు నగరానికి చెందిన అధికారపార్టీ నేత అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం సీరియస్ కావడంతోపాటు అటవీ, రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులను అప్రమత్తం చేసింది. నెల రోజుల నుంచి మైనింగ్ మాఫియా సైదాపురం నుంచి మకాం మార్చింది. హిటాచీలు, టిప్పర్లు, లారీలు, జెసిబీలు మొత్తం అక్కడ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయాయి. ప్రస్తుతం అక్కడ ఉన్న సరుకు ఏం చేయాలి, ఎలా తరలించాలో అర్థంకాక ఇబ్బందులు పడుతోన్న వైసిపి , టిడిపి నేతలు అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది....

తెల్లరాయి 'పంచాయతీ'..!

సైదాపురం మైనింగ్ మాఫియాలో కీలకంగా ఉన్న వైసిపి నేతల మధ్య ఆపార్టీ అధిష్టానం సయోధ్య కుదిర్చినట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా నెల్లూరు నగరానికి చెందిన అధికారపార్టీ ప్రజా ప్రతినిధి వ్యాపారం చేస్తున్నారు.ఇటీవల మరో నేత అక్కడికి వెళ్లి వ్యాపారం ప్రారంభించారు. వెంకటగిరిలో వైసిపి ఇన్‌ఛార్జ్ కనుసైగల్లో మాఫియా సాగుతున్నట్లు ప్రచారం. ఈ నేపథ్యంలో అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. మీడియా కథనాలతోపాటు, వెంకటగిరి, నెల్లూరు నేతల మధ్య విభేదాలు తీవ్రమైన విషయం తెలిసిందే. వారం రోజుల క్రితం వైసిపి పెద్దలు ఇద్దరి నేతలను వేర్వేరుగా కూర్చోబెట్టి పంచాయతీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇద్దరు కలిసి విభేదాలు లేకుండా, వ్యాపారాలు చేసు కోవాలని, అందుకు సంబంధించి కొంత అను మతులు ఇవ్వడానికి సాను కూలంగా స్పందించినట్లు తెల స్తోంది. నెల్లూరు నేతలకు వెంకటగిరిలో పెత్తనం ఎమిటని స్థానిక నేత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తెల్లరాయి తరలిం చడానికి కొంత అనుమతి ఇచ్చి, మిగిలింది అక్రమంగా తరలించు కుపోవడానికి సన్నా హాలు సాగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మళ్లీ సైదాపురం మాఫియా ఆడగాలు పెరగ న్నాయి. ప్రభుత్వం పెద్దలు పంచాయతీ చేయడంతో జిల్లా అదికారులు బిక్కముఖం వేస్తు న్నట్లు తెలిసింది. ఏం జరుగుతుందో చూడాలి..

తవ్వకాలు చేసి ఎక్కడక్కడే వదిలేసిన దృశ్యం

పటిష్టంగా 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'

ప్రజాశక్తి -నెల్లూరు :వికసిత్ భారత్ సంకల్ప యాత్ర, కార్యక్రమాన్ని నిర్దేశించి షెడ్యూలు ప్రకారం పటిష్టంగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. ఎస్. జవహర్ రెడ్డి, కలెక్టర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణ, రీసర్వే పురోగతి, జాతీయ రహదారులకు భూసేకరణ, ఏపీఎఫ్సి గోడౌన్ లకు భూ కేటాయింపు, కామన్ ఫెసిలిటీ సెంటర్స్ నిర్మాణాల పురోగతి, రబీ 2023-24 కంటింజెంట్ ప్లాన్, కౌలు రైతులకు లోన్ మంజూరు, డెయిరీ డెవలప్మెంట్, ఇళ్ల నిర్మాణాల పురోగతి, డిగ్రీ విద్యార్థులకు ఇంటర్ షిప్ తదితర అంశాల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాల యం నుంచి కలెక్టర్ యం. హరి నారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనగా, కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్య వాణి, పశుసంర్థక శాఖ జెడి మహేశ్వరుడు, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుధాకర్, హౌసింగ్ పిడి నాగరాజు, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి హనుమాన్ ప్రసాద్, డిసిఓ సుధా భారతి తదితర అధికారులు పాల్గొన్నారు

దండు రమణయ్య భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం నేత మాదాల వెంకటేశ్వర్లు

దండు రమణయ్యకు నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు :రూరల్ మండలం మట్టెంపాడు గ్రామంలో మతి చెందిన దండు రమణయ్యకి సిపిఎం నేతలు నివాళులర్పించారు. శనివారం దండు రమణయ్య భౌతికఖాయంపై అరుణ పతాకాన్ని కప్పి జోహార్లు అర్పించారు. నివాళి అర్పించి నవారిలో సిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ కార్యదర్శి గుంటి నాగరాజు, రామయ్య, బద్దెపూడి వెంకట సుబ్బయ్య ఉన్నారు.

కదం తొక్కిన మున్సిపల్ కార్మికులు

హామీల అమలు కోరుతూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి - నెల్లూరు

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి కార్పొరేషన్లో పనిచేస్తున్న తమను తక్షణమే పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ పాలకవర్గం సమావేశంలో తీర్మానం చేయాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్ చేశారు. కౌన్సిల్ తీర్మానం చేసే విషయం లో నగర మేయర్ హామీ ఇవ్వకపోవడంతో కార్పొ రేషన్ ప్రధాన ద్వారం వద్ద లోపలికి వెళ్ళేం దుకు ప్రయత్నించిన మున్సిపల్ కార్మికులు ప్రయత్నిం చారు. ఈ ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ సమయంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన , సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు, పోలీసు సిబ్బంది మధ్య తోపు లాటలు వాగ్వాదాలు చోటుచేసు కున్నాయి. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది తమ ప్రభు త్వమేనని, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మున్సిపల్ కార్మికులను ఫర్మినెంట్ చేస్తామని ఆర్భాటంగా హామీలు గుప్పిం చారన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అందజేస్తామని, అసెంబ్లీ సాక్షిగా వాగ్ధానం చేశారన్నారు. అయితే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు కావస్తున్నా ఇంతవరకు ఆ వాగ్ధానాన్ని అమలు చేయలేదన్నారు. మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న వారిలో అత్య ధికులు దళితులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాలు లకు చెందిన వారేనన్నారు. రాష్ట్ర పభుత్వం ఎప్పటికైనా తమను పర్మినెంట్ చేయకపోతుందా అన్న ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. గత కొన్ని ఏళ్లగా రాష్ట్రంలో ప్రభు త్వాలు మారుతున్నాయే తప్ప ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన వాగ్ధానాన్ని అమలు చేయడాన్ని విస్మరిస్తున్నా యన్నారు. ప్రభుత్వం ఆప్కాస్ వంటి బానిస వ్యవస్థను తీసుకొని వచ్చి 60 ఏళ్లు నిండిన కార్మికులను ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా అర్ధాంతరంగా ఇళ్లకు పంపి వేయడం దారుణమన్నారు. మున్సిపల్ కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఎం, జనసేన సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ధర్నాలో రూరల్ కార్యదర్శి బత్తల కిష్టయ్య, సిఐటియు నగర కార్యదర్శి నాగేశ్వరరావు,రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్,రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్,దేశమూర్తి, సుజాతమ్మ, ఆర్.ఎం. సునీల్ భాగ్యమ్మ, కొండమ్మ,ఎం శ్రీనివాసులు,షబ్బీర్, నాగేశ్వరరావు ఉన్నారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా శనివారం చెక్కులు పంపిణీ చేశారు. మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన గోళ్ల శేషయ్య కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా రూ 5,00,000 చెక్కును అందజేశారు. కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు మాట్లాడారు. కష్టకాలంలో ముఖ్యమంత్రి, శాసన సభ్యులు ఆర్థిక సహాయం చేసినందుకు కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

జలదిగ్బంధంలో కేసరగుంట కాలనీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం 25 వార్డు కేసరగుంట కాలనీ ఇటీవల్లా కురిసిన వర్షాలకు చెరువును తలపిస్తోంది. ఇక్కడ ఉన్న ఫైర్ స్టేషన్ పూర్తిగా మునిగి పోయింది. అలాగే గౌతమి స్కూల్ దగ్గర రోడ్డుపై 3అంగుళాలు నీరు ఉది. నడవడానికి వీలులేదు. ఫైర్ స్టేషన్ సిబ్బంది తమ డ్యూటి చేయ లేని పరిస్థితి ఎర్పడింంది. దీంతో ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చాకలి కుంట ,ఫైర్ స్టేషన్,చేపల మార్కెట్ నుంచి వచ్చే నీళ్ల కాలువ గుండా పోయే కాలువకు అడ్డంగా ఉన్నా మట్టి, రాళ్లు మునిసిపల్ చిబ్బంధి తిసిన క్రింద ఉండే గహాల యజమానులు మట్టి, రాళ్ల తో పూడ్చడం జరిగింది అందువల్ల ఈ పరిస్థితి నెల కొంది కందుకూరు విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పడకండ్ల ప్రసాద్ తెలిపారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

గుడ్లూరు : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో హాజరైన ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడంతో సర్వసభ్య సమావేశం మొక్కు బడిగా సాగింది. సమావేశంలో పాల్గొన్న అధికారులు పాఠ్యాంశం లాగా చదువుకుని చేతులు దులుపుకున్నారు. అగ్రికల్చర్ అధికారి బి రవికుమార్ ఈ ఏడాది వర్షాలు సరిగా కురవకపోవడంతో మండలంలోని రైతులు ఆరుతడి పంటలు అయిన మినుము, నువ్వు, వేరుశనగ వాళ్లతోటలు సాగు చేయాలని సూచించారు. గుడ్లూరు ఎస్సి కాలనీనలో లో వోల్టేజీ రాకుండా చూడాలని విద్యుత్ స్తంభాలు వేయాలని సామర్థ్యాన్ని బట్టి నూతన ట్రాన్స్ఫారములు ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ శంకర్ విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జెడ్పిటిసి బాపిరెడ్డి ,ఎంపీడీవో కే రాజశేఖర్ , ఇఒఆర్డి వై వెంకటేశ్వరరావు , విద్యుత్ ఎఇ పి శ్రీనివాసులు, వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు, ఆర్డబ్ల్యూసీఏఈ పిఆర్ఏఈ రాజశేఖర్ ,హిమాయెల్ మండ లంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. డిఎంహెచ్ఒ, అడిషనల్ డిఎంహెచ్ఒ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు మల్లికార్జున, గైనకాలజిస్ట్ పద్మావతి, టీబీ యూనిట్ పర్యవేక్షకులు సుధాకర్, శబరినాథ్, ల్యాబ్ టెక్నిషియన్ బోజి, ఆరోగ్య పర్యవేక్షకురాలు మస్తానమ్మ, ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మహదేవపురంలో గ్రామ సచివాలయంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం ప్రారం భించారు. ముఖ్య అతిథిగా డిఎల్‌డిఒ పి. పద్మజ మండల అభివద్ధి అధికారి విజయ శేఖర్ పాల్గొని మాట్లాడారు. మాచవరం రెండవ వైద్యాధికారి డాక్టర్ రాకేష్ ,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వి. రాము, ఇతర మండల అధికారులు, హెల్త్ సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-ఉలవపాడు :మండలంలోని కరేడు పంచాయతీ లో శనివారం పొట్లూరి శ్రీకాంత్, మానస వివాహ మహోత్సవం జరిగింది. శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.గ్రామ పెద్దలు ఉన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు :ఈనెల 27 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహ ధర్నా కార్యక్రమంలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో కార్మిక వర్గానికి తీవ్రంగా హాని చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏవి లేకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, బ్యాంకు, ఎయిర్ పోర్ట్, స్టీల్ ప్లాంట్ లు, సముద్ర మార్గాలు అన్ని ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దొరికిన కాడికి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాలా తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కార్మికులు ఐక్యమై నవంబర్ 26 27 తేదీల్లో జరిగే మహాధర్నాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి గోపాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 27, 28 రెండు రోజులు విజయవాడలో జరుగుతున్న మహాధర్నాన్ని జయప్రదం చేయాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. సిఐటియు కందుకూరు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి , ఉపాధ్యక్షులు ఎ అనురాధ ,సహాయ కార్యదర్శి ఎస్ఏ గౌస్, పట్టణ కమిటీ సభ్యులు పద్మ, షబ్బీర్ పాల్గొన్నారు.కాంటాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ,ప్రభుత్వ ఉద్యోగస్తులుగా ప్రభుత్వ కార్యాల యాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ గుర్తించాలని ఈనెల 27, 28 విజయవాడలో జరుగుతున్న మహాధర్నాలో అందరూ పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు.సిఐటియు పట్టణ నాయకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.

కందుకూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-ఉలవపాడు :ఉలవపాడు ఐసిడిసి ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీల వేతనాల పెంపు, గ్రాడ్యుటి, పెన్షన్ అమలు, పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారు. ఈ మేరకు నివారం నాడు సిడిపిఓ బి విజయ కుమారికి సిఐటియు నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవి కుమార్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్ ఇంద్రావతి, సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షులు లతా రెడ్డి, కార్యదర్శి సయ్యద్ గౌస్ బాషా పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

'ప్రకాశం'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-కందుకూరు :ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఇంపార్ సంస్థ సిఇఒ సర్టాక్ సెటినర్, హెడ్ ఆఫ్ ఇండియా ఆపరేషన్ అధినేత మోహన్ కష్ణ , సీనియర్ కన్సల్టెంట్ అండ్ మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. ఎంపికైన విద్యార్థులకు హైదరాబాద్ బ్రాంచ్‌లో నాలుగు నెలల ట్రైనింగ్‌తో పాటు స్టైఫండ్ వుంటుందన్నారు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా 5 నుంచి 6 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం కల్పించనున్నట్లు సర్టాక్ సెటినర్ తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలో ఉద్యోగ ఆఫర్ లెటర్‌ను సాధించిన విద్యార్థులు యస్. సింధు ప్రియా, బి. పల్లవి, జి. లక్ష్మీ శ్రావ్య , కె. టీచరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వారిని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినం దించారు. తుది రౌండ్ కు ఎంపికైన మరో ఏడుగురు కూడా ఆఫర్ లెటర్‌ను సాధిస్తారని ప్రగాఢ నమ్మకం తన కుందన్నారు. అంతర్జాతీయ మల్టీ నేషనల్ కంపెనీ ఉద్యోగాలకు 11 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపిక తమ నాణ్యమైన విద్య ప్రణాళికకు గీటు రాయని ఆయన తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీల కొలువులు కష్టమైన ఈ తరుణంలో , ప్రాంగణ ఎంపిక జరిగేలా కషి చేసిన విజయ శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల టిపిఓ యస్.బాలకష్ణ, ఎఒ దాసరి కొండలరావు , ప్లేస్మెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.. !

డిఎస్ఒ కార్యాలయం

ప్రజాశక్తి-నెల్లూరు

రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై అవగాహన కల్పిస్తున్నామని జిల్లా పౌరసరఫరా అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాపితంగా 7.18 లక్షల కుటుంబాలకు ప్రతి నెలా 19.92 లక్షల టన్నుల బియ్యం రేషన్ షాపుల నుంచి సరఫరా చేస్తున్నామన్నారు.ఈ బియ్యంలో పిల్లలు, మహిళలకు పౌషకారం అందేలా యంత్రాల ద్వారా పోర్టిఫైడ్ బియ్యం తయారు చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజనం, హాస్టల్ విద్యార్థులు, రేషన్ షాపులకు అందిస్తు న్నామన్నారు. 2021 నుండి ఈ విధానం అమలు జరుగుతుందని, ప్రతి బస్తా బియ్యంతో పోర్టిఫైడ్ బియ్యం కలిపి పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల నగరంలోని పలు ప్రాంతాల్లో మహిళలు బియ్యం చూడగా నీటిపై తేలియడడం, బియ్యం భిన్నంగా ఉండడంతో ఆందోళన వ్యక్తం చేసినట్ల తమ దృష్టికి వచ్చిందని, ప్రజలకు అవగాహన లేకపోవడంతో ప్లాస్టిక్ బియ్యం అనుకుంటున్నట్లు తెలిసిందన్నారు. వెంటనే విజిలెన్స్, డిఎస్ఒ, కార్యాలయ సిబ్బంది పలు ప్రాంతాల్లో పర్యటిం చారన్నారు. విజిలెన్స్ సిఐ సుధాకర్‌రెడ్డి, తహశీల్దారులు జివిఎస్‌కృష్ణ, ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్లు డి. లక్ష్మీ, నారాయణ సిఎస్‌డిటి యు. రాజశేఖర్ నెల్లూరు రూరల్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదన్నారు. ఆ బియ్యంతో ఇబ్బందులు లేవని తెలిపారు.

'టిఆర్ఆర్'లో రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఐక్యుఎసి ఆధ్వర్యంలో నవంబర్ 26ను పురస్కరించుకుని రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు రాజ్యాంగ విలువలు, స్ఫూర్తి, లక్ష్యాలను తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిణామ క్రమాన్ని సింహావలోకనం చేసి, రాజ్యాంగ విలువలు, లక్ష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర ప్రసంగిస్తూ విద్యార్థులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ రాజగోపాల్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత రాజ్యాంగ పనితీరు, పాలకుల యొక్క జవాబు దారితనం, సమాఖ్య స్ఫూర్తి, రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల యొక్క హక్కులు మరియు విధులు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంకా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా ప్రసంగించారు. రాజ్యాంగ ప్రవేశికను చదివి, ప్రతిజ్ఞ చేశారు. కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా

టాలెంట్ టెస్ట్ నిర్వహణకు సిద్ధం

-కార్పొరేట్ స్కూల్ నిర్వాహకం
-ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్న విద్యార్థి సంఘాలు

ప్రజాశక్తి -పొదలకూరు

రంగు రంగుల బ్రోచర్లు... బంపర్ ఆఫర్లు... కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌లు, ఉచిత విద్యాబోధన, ఇలా రకరకాల ఆకర్షణలతో టాలెంట్ టెస్ట్ పేరుతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేయడం కార్పొరేట్ల స్కూళ్లకు అలవాటుగా మారింది. కొందరైతే తాము పెట్టిన ప్రవేశ పరీక్షల్లో అత్యధిక మార్కులు వచ్చాయని, తమ కార్పొరేట్ కాలేజీ నుంచి మీకు 30 నుంచి 50 రాయితీ ఉంటుందని ఆశ చూపుతూ విద్యార్థులను వల్లో వేసుకుంటున్నారు. తీరా వారిని చేర్చుకొని ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. వాస్తవం తెలియక తల్లిదండ్రులు ప్రతి టాలెంట్‌టెస్ట్‌కు తమ పిల్లలను పంపుతున్నారు. తమ పిల్లల్లో ప్రతిభకు కొలమానంగా ఈ పరీక్షలను వారు భావిస్తున్నారు.అయితే నిర్వాహకులు మాత్రం అడ్మిషన్లులకు కక్కుర్తిపడి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. టాలెంట్ టెస్ట్ పేరుతో అడ్మిషన్ల వేట ప్రారంభించారు. విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ఎటువంటి టాలెంట్ టెస్ట్‌లను నిర్వహించకూడదు. అందుకు విరుద్ధంగా పదో తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ల పేరుతో సంస్థలు మోసం చేస్తున్నాయి. జిల్లాస్థాయిలో ఉండే ఈ మోసపు టాలెంట్ ప్రస్తుతం మండల స్థాయికి పాకింది. తాజాగా పొదలకూరు పట్టణంలోని ఓ నాన్ కార్పొరేట్ పేరుతో నిర్వహిస్తున్న ఓ కార్పొరేట్ స్కూల్ యాజమాన్యం వారి స్కూల్లో నిర్వహించాడానికి సన్నాహాలు చేస్తున్న తరుణంలో టాలెంట్ టెస్ట్ వివాదానికి తెరతీసింది. విద్యార్థి సంఘాలు, కొందరు తెలివైన తల్లిదండ్రులు ఇలా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరగనున్న ఈ టాలెంట్ టెస్ట్ ను మండల విద్యాధి కారులు ఆపాలని, నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్న ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తల్లి దండ్రు లుతో కలిసి ఆ పాఠశాల ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

దళితవాడ షబ్బీర్ కాలనీ పాఠశాలలను ఎంఇఒ షేక్ మస్తాన్ వలి, తోట శ్రీనివాసులు శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వర్క్‌బుక్స్ పూర్తిగా రాశారా లేదా ఉపాధ్యాయులు కరెక్షన్ చేశారా సకాలంలో సిలబస్ పూర్తి చేశారా అని ప్రతి విషయాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు విద్యార్థుల సంఖ్యను బట్టి తగు మోతాదులో కందిపప్పు తదితర వస్తువులు వేసి మధ్యాహ్న భోజనము తయారు చేసే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి చూస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం తప్పనిసరిగా రుచి శుచికరంగా భోజనం తయారు చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ప్రధాన ఉపాధ్యాయులు లియాఖత్అలీ, షబ్బీర్ ఉపాధ్యాయులు మున్నా, ఖలీల్, రామకృష్ణ పాల్గొన్నారు.

రూ.40వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : శ్రీ సాంబశివ వాటర్‌బెల్ ట్రస్ట్ దాతృత్వం నిత్య అన్నదాత శ్రీ సాంబశివ వాటర్‌బెల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేల వంతున రూ.40 వేలు ఆర్థికసాయం చేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు పరిధిలోని నారాయణరావు పేటలో మృతి చెందిన భాజాభజం కుటుంబాన్ని పరామర్శించిన కంచి పరమేశ్వర్ రెడ్డి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా 6వ వార్డు పరిధిలోని ఆచార్య వీధిలో ఇటీవల మృతి చెందిన నల్లబోతుల వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. 12వ వార్డు పరిధిలోని అరుంధతీయ పాలెంకు చెందిన ఉసురుపాటి రామూర్తి మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థికసహాయం అందజేశారు. 19వ వార్డు పరిధిలోని ఎస్‌సి కాలనీకి చెందిన నూతలపాటి పెంచలయ్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మృతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు కష్టకాలంలో రూ.10 వేలు ఆర్థికసాయం అందజేసిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఐఇ వాగాల శ్రీహరి, 19వ వార్డు ఇన్‌ఛార్జీ కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమవార్డు పరిధులలో, ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో పేదలకు అంత్యక్రియల సమయంలో పడవలె ఆర్థిక సహాయం అందించడం ఎంతో మహాత్కార్యం అని పరమేశ్వర్ రెడ్డిని కొనియాడారు. మెప్మా ఆర్పీలు సమీనా, నాగరాణి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్లో భాగంగా వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో ఆటలలో పాల్గొనదలచిన వారు 27వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు సచివాలయాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆత్మకూరు ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో 15 సంవత్సరాలు పైబడిన ప్రతిఒక్కరూ ఈ క్రీడలలో పాల్గొనవచ్చన్నారు. పోటీలలో పాల్గొన దలచిన వారికి ఒక్కొక్కరు రెండింటికి మించి పాల్గొనరాదనే నిబంధనను అనుసరించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పురుషులకు, మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. కావున క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డిసెంబర్ 11వ తేదీ నుండి ప్రతి సచివాలయ పరిధిలో విజేతలను మండలస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ప్రభుత్వమే అవసరమైన ఆట వస్తువులను సమకూర్చుతామని, ఔత్సాహిక యువత యువకులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక వరిరకాలతో సాగునీరు ఆదా

ప్రజాశక్తి- సంగం : స్వల్పకాలిక వరి రకాలను సాగు చేసుకోవడం ద్వారా సాగునీటి ఆదా చేయవచ్చని ఎడిఎ డి.సుజాత తెలిపారు. మండలంలోని జెండాదిబ్బ కేంద్రంలో సాగునీటి యాజమాన్యం పై శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడిఎ సుజాత మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో స్వల్పకాలిక వరి రకాలు లైన ఎన్ఎల్ఆర్ 34449, కెఎన్ఎం 1638, ఎన్ఎల్ఆర్ 3354 ఆర్ఎన్ఆర్ 15048 తదితర రకాలు సాగు చేసుకోవాలని సూచించారు. వచ్చేనెల 15వ తేదీ లోపు నాట్లు వేసుకుంటే పంట అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీహరి మాట్లాడుతూ డ్రమ్ సీడర్ లేదా వెదజల్లే పద్ధతిలో వేస్తే పది రోజులు ముందుగానే పంట కోతకు వస్తుందని వివరించారు. కార్యక్రమంలో విఎఎ రాజశేఖర్, గ్రామ సర్పంచి శంకరయ్య, రైతులు పాల్గొన్నారు.

పొరుదల కాలువకు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పడుగుపాడుకు సంబంధించి కొత్త కాలువ, పోతిరెడ్డి పాలెం కాలువ, లేగుంట కాలువలను ఉపాధి హామీ పథకం ద్వారా మరమ్మతులు చేసేలా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పడుగుపాడు సహకార సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జునరెడ్డి తెలిపారు. కోవూరు మండలం, పడుగుపాడు, లేగుంటపాడు గ్రామ పంచాయతీల్లో శనివారం రబీ పంటకు సంబంధించిన నీటి యాజమాన్యం, విత్తనాల ఎంపిక, తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇరిగేషన్ ఏఇ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, లేగుంటపాడు ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, మహిళా బ్యాంక్ సీఈఓ ప్రసాద్‌రెడ్డి, రైతులున్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పద్మావతి రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు.

27 నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని 16 సచివాలయాల పరిధిలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి సచివాలయ స్థాయిలో ఈ నెల 27నుంచి 15 సంవత్సరాలు పైబడ్డ యువతీ యువకుల నుంచి దరఖాస్తులు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఈ క్రీడలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఫిజికల్ డైరెక్టర్లతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఇఒ-2 వై.చెంచు లక్ష్మమ్మ, ఆర్ డబ్ల్యూఎస్ గృహ నిర్మాణ శాఖల ఏఈలు జగదీష్, మాధవయ్య, ఫిజికల్ డైరెక్టర్లు మధుసూదన్‌రావు, రమేష్ బాబు, డానియేల్, తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాల జోలికెళ్లొద్దు..

ప్రజాశక్తి-కోవూరు : సమాజంలో యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని, స్రవణ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇఎస్ రవికుమార్ అన్నారు. కోవూరులోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో శనివారం ఇటీవల కాలంలో రెండు కేసుల్లో స్వాధీనం చేసుకున్న 9 మద్యం సీసాలను ధ్వంసం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్ఇబి కోవూరు సిఐ నరహరి, సిబ్బంది ఉన్నారు.

పాడి రైతులు అభివృద్ధి

ప్రజాశక్తి-కొడవలూరు : పెయ్యదూడల ఉత్పత్తి పథకం ద్వారా పాడి రైతులు ఆర్థికంగా వృద్ధి చెందుతాయని పశు సంవర్ధకశాఖ ఎడి డాక్టర్ టి సోమయ్య తెలిపారు. మండలంలోని దామేగుంట పెయ్యదూడల ఉత్పత్తి పథకంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం ఏడి జి ప్రసన్నాంజనేయ రెడ్డి పశు వైద్య అధికారి ఎం హర్షవర్ధన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి-కొడవలూరు : బాల్య బలవంతపు వివాహాలను వ్యతిరేకిద్దామని వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం ఎస్.రుక్మిణీ పిలుపునిచ్చారు. శ్రీహక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కొడవలూరు సందర్భంగా ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని భారీ ర్యాలీ నిర్వహించారు. సీసీలు కే ఉదయ్ కుమార్ శ్రీదేవి మమత సంఘమిత్ర కోసేధికారి ప్రవీణ సంఘ బంధాల సభ్యులు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని కొత్త వంగల్లు చీకి రేణిగుంటకు చెందిన పది గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ కిట్‌లు ఉచితంగా పంపిణీ చేశారు. వీటిని గ్రామ ఉపసర్పంచ్ చక్కా శైలజ చేతుల మీదగా శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. వైసిపి సీనియర్ నేత చక్కా మనోహర్ బాబు, వేముల వెంకటేశ్వర్లు చక్కా రామయ్య ఈగ తిరుపతమ్మ శూలం హరిబాబు ఉమామహేశ్వరరావు మాలాద్రి సుమన్ శ్రీహరి దశయలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఆదా..

ప్రజాశక్తి-కొడవలూరు : వ్యవసాయాధికారులు సూచించే నీటి యాజమాన్య పద్ధతులు పాటిస్తే సాగునీరు ఆదా చేసుకోవచ్చని ఏఓ సిహెచ్ లక్ష్మి సూచించారు. మండలంలోని మిక్కిలింపేట, యల్లాయపాలెం, కొత్తవంగల్లులో నీటి యాజమాన్యం పై శనివారం రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బుచ్చి ఇరిగేషన్ ఏఈ వినయ్ కుమార్, వీఏఏలు జీ.ఉమా మహేష్, సిహెచ్ వంశీకష్ణ,శివజ్ఞాన ఉన్నారు.

పలుచోట్ల స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

మాట్లాడుతున్న కావలి ఉమెన్స్ ఫోర్స్ కన్వీనర్ శారద

ప్రజాశక్తి-కావలి

స్థానిక పెన్షనర్స్ భవనంలో 'మహిళలపై హింసా వ్యతిరేక దినోత్సవాన్ని' శనివారం పెన్షనర్స్ అసోసియేషన్, కావలి ఉమెన్ ఫోర్స్ సంయుక్తంగా సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న మహిళలపై హింసను వ్యతిరేకించడమే స్ఫూర్తి కలిగించాలనే లక్ష్యంతో ప్రతిఏడాది ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతున్నారని, కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద తన సభ్యులతో కలిసి మహిళలు, బాలికలపై జరుగుతున్న పలురకాల హింసను వ్యతిరేక పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద మాట్లాడుతూ నాటి మధ్య యుగం నుండి నేటి ఆధునాతన యుగంలోనూ మహిళలు ఎన్ని రంగాలలో ఎంత ఎదుగుతున్నా, తమ సమర్థతను నైపుణ్యాలను నిరూపించుకుంటూ "కాదేదీ మహిళకసాధ్యం" అని చాటుతున్నా, దేశంలో స్త్రీలు రెండవ తరగతి పౌరురాలిగానే గుర్తించబడుతుందన్నారు. మణిపూర్‌లో జరిగిన భారతమాతలపై దుశ్శాసన పర్వాలు ప్రపంచదేశాల ముందు మవదేశ ప్రతిష్టతను దెబ్బతీశాయన్నారు. గృహహింస నిరోధక చట్టం 2005 మహిళా సంఘాలు పోరాడి సాధించి తెచ్చుకున్న చట్టమని, దానిపై ప్రభుత్వ సంబంధిత శాఖ అధికారులకు, పోలీసు అధికారులకు మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మానవత సంఘీభావం కలిగి ప్రేక్షకపాత్రను వీడి స్త్రీలపై హింసను నాశనం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఎ.రమణయ్య, సాయిరామ్ సింగ్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు రమణారావు, కృష్ణారావు, సుకన్యకావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు సుజాత, జమున, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-సీతారామపురం : మండల సమైక్య ఆధ్వర్యంలో శనివారం ఒబి అధ్యక్షతన జెండర్ వివక్షత వ్యతిరేకత కార్యక్రమాన్ని స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ వెలుగు ఏపిఎం బిడ్డబ్బ సుధాకర్ రావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో జెండర్ వివక్షత వ్యతిరేకత కార్యక్రమ ప్రచారం కోసం కార్యచరణ ప్రణాళిక 25వ తేదీ నుండి నాలుగు వారాలపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి వారంలో మహిళలపై హింస గురించి, రెండవ వారంలో బాలవివాహాల గురించి, మూడవ వారం రక్తహీనత గురించి, చివరి వారంలో ఆడపిల్లల విద్య గురించి కార్యచరణ ప్రణాళికను నాలుగు వారాలపాటు నిర్వహిస్తామన్నారు. దానిపై డ్వాక్రా మహిళలతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిసిలు, ఒబిలు, విఒఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి రూరల్ : అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలోని వెలుగు కార్యాలయంలో మండల పరిధిలోని పొదుపు సంఘాల మహిళలకు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏపిఎం కాంతారావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో మానవహారం నిర్వహించి అక్కడ నుండి ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, సామాజికవేత్త మాలకొండారెడ్డి, నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారని ప్రతిఒక్క పథకం కూడా మహిళల ఖాతాలోనే వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎంవి కృష్ణమోహన్, పకృతి వ్యవసాయ శాఖ డిపిఎం మాలకొండయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కృపమ్మ, విజయలక్ష్మి, వైసిపి నాయకులు శ్రీనివాసులు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, వెలుగు కార్యాలయ సిబ్బంది ఆర్పీలు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

క్షయ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి సిహెచ్‌సిలోని ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ పోషకాహారాన్ని, అదేవిధంగా మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి ఎక్కువ సస్పెక్ట్ కేసులను ల్యాబ్‌లకు పరీక్ష నిమిత్తం పంపాలని క్షయ వ్యాధి గ్రస్తులను ఎక్కువ సంఖ్యలో గుర్తించాలని సూచించారు. బిసిజిటి గకాను త్వరలో 60 సంవత్సరాలు పైబడిన వారికి సుగర్ వ్యాధిగ్రస్తులకు క్షయతో బాధపడిన వారికి, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు ఈ టీకాను అందిదిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను గండిపాలెం వైద్యాధికారిని డాక్టర్ శివకల్పనతో కలిసి అందజేశారు. సిహెచ్‌సిని తనిఖీ చేసి అక్కడ అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎక్కువ సంఖ్యలో క్షయ అనుమానిత కేసులను పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు ప్రతిరోజు పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య వైద్యాధికారి కలసపాటి.వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య, ట్రీట్‌మెంట్ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, ఎస్‌టిఎస్ మురళి, డిప్యూటీ పారామెడికల్ అధికారి పాల్గొన్నారు.

కుల ధృవీకరణ లేక విద్యకు దూరం

ప్రజాశక్తి-ఉదయగిరి : వందేళ్ల ప్రస్థానంలో ఎస్‌సి మోచీ తెగకు కులధ్రువీకరణ కరువు కావడంతో ప్రభుత్వ పథకాలు విద్యార్థులు విద్యకు దూరమయ్యారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. శనివారం స్థానిక యూనియన్ రోడ్ సమీపంలోని ఎస్‌సి మోచీ 10 కుటుంబాలు రోడ్డెక్కి వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంతాన్ని నావాబులు పరిపాలన సాగించే క్రమంలో రాజులకు, ధనవంతులకు ఖరీదైన పాదరక్షలు కుట్టి ఇచ్చే వృత్తితో తమ పూర్వీకులు ఉదయగిరి సామ్రాజ్యంలోకి కర్ణాటక నుండి వలస వచ్చారని అదే వృత్తి బ్రిటీష్ పాలనలోనూ కొనసాగించామని, అప్పటి నుండి ఇప్పటి వరకూ ఉదయగిరిలో తమ కులం పేరుతో ఒక వీధి ప్రత్యేకంగా ఉన్నప్పటికీ తమకు కుల ధ్రువీకరణ నేటికీ జరగలేదని ఉదయగిరిలోని మోచీ తెగకు చెందిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రత్యేక కులగణన ప్రారంభించే క్రమంలో తమను గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించాలని ఎక్కడికక్కడ అందరూ వలసలు పోగా కేవలం ఒక పది కుటుంబాల వాళ్లం మాత్రమే ఇక్కడ ఉంటున్నామని తెలిపారు. మగవాళ్లు కూలి పనులకు వెళితే, ఆడవాళ్లు టిఫిన్ సెంటర్లు నడుపుకుంటూ కుటుంబాలను నెట్టుకొస్తున్నామని వాపోయారు. పిల్లలను చదివించుకున్నప్పటికీ ఉన్నత చదువులకు కులధ్రువీకరణ అడ్డుగా నిలిచిందని కొన్ని సంవత్సరాల నుండి తమ కులం మోచీ అని ప్రభుత్వం దగ్గర నిరూపించుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నామని వారు అంటున్నారు. తాము ఎస్‌సి మాదిగ కేటగిరికి వర్తిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కులగణన కార్యక్రమం ప్రారంభించినట్లు ఈ కార్యక్రమంతోనైనా తమ కులాన్ని పరిగణించి ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయాలని కోరారు.

మేకపాటితోనే ఉదయగిరి అభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణ అభివృద్ధి ఒకేఒక్క నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితోనే సాధ్యమవుతుందని జిల్లా కోఆప్షన్ సభ్యులు మండల అధ్యక్షులు గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సూచనల మేరకు సినిమా హాల్ వీధి, మంగలి కట్ట, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అత్యధికంగా డ్రెయినేజీ కాలువలు, సిసి రోడ్లను, పారిశుధ్యం, కుక్కల బెడద సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి స్థానికులు నాయకులు, కార్యకర్తలు తెలిపారు. సమస్యలు పరిష్కరించడానికి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టి తీసుకువెళ్లి ఆయన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు మట్ల లక్ష్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలకు సాగునీరు అందించాలి

- తహశీల్దారుకు వ్యవసాయ కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి జలదంకి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జలదంకి మండల రైతంగానికి చిన్నక్రాక బ్యాలెన్స్ రిజర్వాయర్ ద్వారా సోమశిల జలాలను అందించి ఆరుతడి పంటలకు సాగు చేసుకునేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు సంయుక్తంగా జలదంకి తహశీల్దార్ బివి రమణారావుకు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. గత ఏడాది సోమశిల జలం అధికారుల నిర్లక్ష్యం వల్ల లేట్ (ఖరీఫ్) లేట్ (రబీ) సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. దానికి తోడు అకాల వర్షాల వల్ల మండలంలోని కొన్ని గ్రామాలలో కోతలకు వచ్చిన పంట నీటి పాలయిందని ఆవేదన వెలిబుచ్చారు. చేపల కాంట్రాక్టర్లు చెరువులోని నీటిని అధికారుల అనుమతులు లేకుండా తమ ఇష్టారాజ్యంగా నీటిని వదిలి వేసి చేపలు పట్టుకున్నారన్నారు. ఈ కారణంగా కొంతమంది రైతులు కొన్ని గ్రామాలలో పంటలు చేతికి అందే దశలో ఆఖరితడులు అందక పైర్లు తీవ్రంగా నష్టపోయాయని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి తమ ఆవేదన వెలిబుచ్చారు. ఈసారైనా మానవత దృక్పథంతో అధికారులు స్పందించి ఆరుతడి పంటలకు సాగునీరు అందిస్తే రైతులు అప్పుల ఊబి (అప్పుల బాధ) నుండి బయటపడతార న్నారు. జలదంకి అధికారులతో పాటు ఇరిగేషన్, అగ్రికల్చర్, సోమశిల, పోలీసు శాఖలు సమన్వ యంగా పనిచేస్తే రైతులుకు లోటు లేకుండా ఆరుతడి పంటలకు సాగునీరు అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావి మాల్యాద్రి, గోసు ప్రసాద్, మద్దిరెడ్డి కృష్ణారెడ్డి, ముప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

విజయవాడలో 27, 28 తేదీలలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని మండల సిఐటియు అధ్యక్షులు ఎస్.కె చాన్‌భాషా పిలుపునిచ్చారు. శనివారం ఇందుకూరుపేటలోని ఆటోస్టాండ్ వద్ద కరపత్రలాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో కార్మిక వర్గానికి తీవ్రంగా హాని చేస్తున్నాయన్నారు. కనీస వేతనాలు ఉద్యోగ భద్రత రిటైర్‌మెంట్ బెనెఫిట్స్ ఏవీ లేకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ రంగసంస్థలు రైల్వే, బ్యాంకులో ఎయిర్‌పోర్ట్స్ స్టీల్ ప్లాంట్‌లు, బ్యాంకులు సముద్ర మార్గాలు అన్ని అమ్మేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దొరికిన కాడికి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాలా తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కార్మికులు, ఐక్యమై నవంబర్ విజయవాడలో జరిగే మహాధర్నాల జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు నక్క నరసింహ, సీనయ్య, ఫయాజ్, బాబు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు రక్షణ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

వాసవి క్లబ్ అధ్యక్షులు కర్నాటి సుబ్బారావు శనివారం ట్రాఫిక్ పోలీసులు పడుతున్న ఇబ్బందులు గమనించి మంచి ఆలోచనతో డిఎస్‌పి వెంకటరమణ రెయిన్ కోట్, తలకు టోపీ, టర్కీటవల్, పంపిణీ చేశారు. మంచి ఆలోచనతో ట్రాఫిక్ పోలీసులకు సోదరభావంతో సహకారాలు అందించిన కర్నాటి సుబ్బారావును డి.ఎస్.పి. వెంకటరమణ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో 1వ పట్టణ సిఐ శ్రీనివాసరావు, 2వ పట్టన సిఐ సుధాకరరావు, పోలీస్ సిబ్బంది, డాక్టర్ పాదర్తి

నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : 31వ వార్డులో శనివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అందించే పథకాలను వివరిస్తూ, వారికి ఏడాదికి వచ్చే ఆదాయాన్ని తెలియబరుస్తూ, బాండు రూపంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వార్డులో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, వార్డు సమస్యలపై చర్చించి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంచాల ప్రసాద్, నల్లమోతు శ్రీనివాసులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్ల వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం జనతాపేటలో నివాసముంటున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ఎల్ఇఆర్ లీలావతి పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా శివరామ సుబ్బయ్య కాలనీలోని నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటిదాత ఎల్.ఇ.ఆర్. లీలావతి సంయుక్త సేవాసంస్థ స్థాపించినప్పటి నుంచి ప్రతీ సంవత్సరం వారి ఇంట్లో జరిగే శుభకార్యాలు, పుట్టిన రోజుల నాడు పేదలకు ఏదో ఒక రూపంలో సేవలందించడం గొప్పవిషయమని తెలిపారు. ఈ సందర్భంగా లీలావతికి సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

కదం తొక్కిన మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని సైతం పట్టించుకోకుండా మున్సిపల్ కార్పొరేషన్లో పనిచేస్తున్న తమను తక్షణమే పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం అందజేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ పాలకవర్గం సమావేశంలో తీర్మానం చేయాలని కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల డిమాండ్ చేశారు. కౌన్సిల్ తీర్మానం చేసే విషయంలో నగర మేయర్ హామీ ఇవ్వకపోవడంతో కార్పొ రేషన్ ప్రధాన ద్వారం వద్ద లోపలికి వెళ్లేందుకు మున్సిపల్ కార్మికులు ప్రయత్నించారు. కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన, సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు, పోలీసు సిబ్బంది మధ్య తోపులాటలు వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. జిల్లావ్యాప్తంగా వర్షాలు పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కానీ వర్షాలు నామమాత్రంగానే పడుతుండడం ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. సోమశిల జలాశయ నీటిని విడుదల చేసేందుకు జెడ్‌పి కార్యాలయంలో ఐఎబి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష నేతలకు అడ్డంకి లేకుండా వారిపై గృహ నిర్బంధాలు చేపట్టారు. వారిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరు కూడా కానవస్తోంది. ఐఎబి సమావేశంలో పలుప్రాంతాలలో సోమశిల ఆయకట్టుకు సంబంధించి నీరు వదలక పోవడంతో ఆయా ప్రాంతాల రైతులు స్పందన కార్యక్రమాల్లో వినతిపత్రాలు అందజేస్తున్నారు. ఆరుతడి పంటకు సాగునీరు అందించాలని వాపోతున్నారు. 27, 28వ తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, సిపిఎం నాయకులు కరపత్రాలు అందజేస్తున్నారు. జిల్లాలో కులగణన సర్వే చేయాలని అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ప్రభుత్వం దానిని వాయిదా వేయడంతో ప్రస్తుతానికి ఆ ప్రక్రియ ఆగింది.

వీక్షణం

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 221 / 2022

Union Bank of India, Erstwhile Andhra Bank, Mulapet Branch, Nellore, Represented by its Sr. **Branch Manager** - Plaintiff

Vs

M/s. Lohitha Picles, rep. by its Prop. **Kolathaluri Vijayalakshmi** - Defendant

Notice

To,
M/s. Lohitha Picles, rep. by its Prop. **Kolathaluri Vijayalakshmi,** S/o **Siva Seenaiah,** residing at New Harijanawada, Inamadugu, Kovur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 1336 / 2021

M/s. State Bank of India, RASMECC & SARC, Vedayapalem, Nellore. Rep. by its Chief Manager - Plaintiff

Vs

Daggumati Nataraju - Defendant

Notice

To,
Daggumati Nataraju, S/o **Subba Rao,** Armed Reserve P.C.No.556, District Police Office, Dargamitta, Nellore City, SPSR Nellore District and residing at Door No. 7-26-1E, 1st Line, Vykuntapuram, Kavali Town, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 524 / 2021

Vankayalapati Sudharani - Plaintiff

Vs

Thanneeru Naresh Kumar - Defendant

Notice

To,
Thanneeru Naresh Kumar, S/o **Pullaiah,** Resident of Vaddipalem, Venkatachalam Village, & Mandal SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరి నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియు న్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే11-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎన్.సునీత
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No. 27 / 2023

O.S.No. 179 / 2012

గుర్రం సుబ్బారాయుడు - D.HR.

Vs

మద్దెల శ్రీనివాసులు (Died) మరియు ఇతరులు - J.D.R's.

To,
JDR No.4. **దాసరి గాయత్రి,** W/o **మహేష్‌బాబు,** పూరేటిపల్లి గ్రామం, గుడ్లూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఎ.పి.

పై నెంబరున పిటిషనర్ / DHR మీ మీద E.P. పిటిషన్ (U/o.21,R-22 of C.P.C.) పరిహారముల నిమిత్తం E.P. పిటిషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 6-12-2023** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం|| 10-30 ని||లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: **6-12-2023**
కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ / DHR తరపు అడ్వకేట్
కందుకూరు

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 650 / 2021

M/s. State Bank of India, RASMEC, Vedayapalem, Nellore. Rep. by its Chief Manager. - Plaintiff

Vs

1. Muthyala Hanumantha Rao, and another - Defendants

Notice

To,
D1. Muthyala Hanumantha Rao, S/o **M. Madhu Sudhan Rao,** residing at D.No.24-7318, 5th Street, Ravindra Nagar, Nellore. SPSR Nellore District.
D2. Mannuru Narasimhulu, S/o **M. Krishnaiah,** residing at D.No.16-9-242, Muthyalapalem, Ramalingapuram, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే12-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Prl. Junior Civil Judge : Gudur

E.P.No. 49 / 2019

N.O.S.No. 195 / 2018

Nakka Srinivasulu - D.H.R.

Vs

G. Annapoorna - J.D.R.

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తేది: 17-1-2024 న ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

Schedule

SPSR Nellore District- Gudur District registration - podalakur sub - district registration, podalakur mandalam, podalakur village in podalakur gram panchayath.

Sy. No:	Clarification	Full Extent	Enjoyment Extent
249-A	Dry Land	1-93	0-28
253	-do-	3-00	0-61
255/1	-do-	12-95	8-72
259	-do-	7-12	2-42
260	-do-	7-56	7-56
269	-do-	30-03	1-43

Total Extent of **Ac 21-02 cents** of land.

Converted as layout for house plots, plot No: 271 an extent of 18 ankanams and 24 Sq. feet, or 146.66 Sq., Yards, vacant site, with measurements of 33 x 40 feet **bounded by. East :** Layout plot No: 274, **South:** Layout plot No: 272, **West:** Layout 33 feet road, **North:** Layout plot No: 270 With all easement rights.

DHR Value **Rs: 2,00,000/-**
Ameena Value **Rs: 2,70,000/-**

గుణ్ణం అరుణ్ కుమార్, బి.ఎ., బి.ఎల్.,
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాది, నెల్లూరు.

కిట్ అందజేస్తున్న మంత్రి కాకాణి

యాజమాన్య హక్కులు చారిత్రాత్మకం..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అసైన్డ్ భూములు, భూమి కొనుగోలు పథకం (ఎల్‌పిఎస్), గ్రామ సేవ ఇనాం (బహుమతి) భూముల లబ్ధిదారులకు పూర్తి యాజమాన్య హక్కులను కల్పిస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు, చుక్కల భూములకు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసున్న ముఖ్యమంత్రి కాబట్టే ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యా ప్తంగా లక్షల ఎకరాల భూమిపై లక్షల మంది పేద లకు లబ్ధి చేకూరనుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. అసైన్డ్ భూముల లబ్ధిదారులలో అధిక శాతం నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీలు ఉన్నారన్నారు. అయితే వారికి స్పష్టమైన యాజమాన్య హక్కులు లేవని ఆయన చెప్పారు. సరైన యా జమాన్య పత్రాలు లేకపోవడంతో వాటి క్రయ విక్రయాలపై లబ్ధిదారులకు ఎటువంటి హక్కులు లేకుండా పోయాయని తెలి పారు. సిఎం భూ యాజమాన్య హ క్కులు కల్పించడంతో లబ్ధిదారులకు అన్ని హ క్కులు పొందే అవకాశం లభించిందని చె ప్పారు. అంతేకాకుండా ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఎల్‌పిఎస్ కింద రుణాలు పొంది కొనుగో లు చేసిన లక్షలాది ఎకరాల భూమిపై పేద రైతు లకు సిఎం జగన్మోహన్ రెడ్డి పూర్తి హక్కులు క ల్పించినట్లు మంత్రి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. దీని రకు ఆ భూములపై వున్న రుణాలు సైతం సిఎం మాఫీ చేశారన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి తీ సుకున్న మరో విప్లవాత్మక నిర్ణయం రీ సర్వే అ న్నారు. 100 ఏళ్ల తర్వాత చేపట్టిన రీ సర్వే ద్వా రా 17.53 లక్షల మంది రైతులకు శాశ్వత హ క్కు పత్రాలు అందాయని చెప్పా రు. 45 వేల సరి హద్దు వివాదాలను పరిష్కారం అయ్యాయన్నారు. ఇదేవిధంగా అసైన్డ్, ఎల్‌పిఎస్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి తీసు కొన్న సంచల నిర్ణయం భారత దేశ చరిత్రలో చి రస్థాయిగా నిలిచిపోతుందని, దాంతో రానున్న ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మళ్లీ జగన్మో హన్ రెడ్డిని సిఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ ఉప్పల శం కరయ్య గౌడ్, ఎంపిపి స్వర్ణత, సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు, ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, జెడ్పిటిసి శే షమ్మ, మాజీ జెడ్పిటిసి చిరంజీవి గౌడ్, ఈదూరు రామారా వ్వులు, అధికారులు, వైసిపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో మోసాలు:టిడిపి

-పోలీసులు తప్పు చేసిన వారినే శిక్షించాలి..
-మాజీ మంత్రి పొంగూరు నారాయణ

మాట్లాడుతున్న మాజీమంత్రి నారాయణ

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నా, పరిశ్రమలు స్థాపించాలన్నా ఒక్క నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఇది ప్రజలందరికీ భవిష్యత్తుకు గ్యారంటీ అని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 43,47,44వ డివిజన్లో బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం శనివారం, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిల కలిసి ఆయన పాల్గొన్నారు. నారాయణకి... డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు డివిజన్లోని పెద్ద బజారు, చిన్నబజారు ప్రాంతాల్లో పర్యటిస్తూ...బాబు షూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ... వైసీపీ అరాచక పాలనను తెలియజేశారు.

అనంతరం మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగూరు నారాయణ మాట్లాడుతూ...ఏ ఇంటికెళ్లినా...ఏ షాపుకెళ్లినా... టీడీపీ చేసిన అభివృద్ధి...వైసీపీ చేసిన అభివృద్ధిని ప్రజలే వివరిస్తున్నారని చెప్పారు. టీడీపీకి ప్రజల్లో ఆదరణ ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకు తాము చేసిన అభివృద్ధిని ప్రజలు మాకు గుర్తు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సారి టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతీ ఒక్కరూ చెబుతున్నారన్నారు. ఈ వైసీపీ అరాచక పాలనకు ప్రజలు త్వరగా ముగింపు పలకాలన్నారు. కొందరు కావాలనే టీడీపీ కార్యకర్తలపైన దౌర్జన్యానికి పాల్పడడం దారుణమన్నారు. ఓటర్ వెరిఫికేషన్లో ఓటీపీ అడగడంలో తప్పేమి లేదని...మీకు ఇష్టముంటేనే ఓటీపీ చెప్పాలని... లేకపోతే చెప్పవద్దన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని అభ్యంతరం...కేవలం ఒక్క నెల్లూరులోనే ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు తప్పు చేస్తారో వారినే శిక్షించాలని ఆయన జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...ఎక్కడికెళ్లినా...నారాయణ కి అనూహ్య స్పందన లభిస్తోందని ...ఇలాంటి రెస్పాన్స్ ని నేను ఎప్పుడూ చూడలేదన్నారు. దీనికి ప్రధాన కారణం నారాయణ చేసిన అభివృద్ధి పనులేనన్నారు. ఈ ఎన్నికలు ఒక అభివృద్ధి ప్రదాతకి...ఒక రౌడీకి మధ్య జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిన ఘనత నారాయణదైతే... రౌడీ యిజం ఎలా ఉంటుందో చూపిన ఘనత అనిల్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. 40వ వార్డులో తమ వాళ్లు ఓటర్ వెరిఫికేషన్ చేస్తుంటే...కావాలనే కొంత మంది అనిల్‌పై దాడి చేసి...దుర్భాషలాడి...పోలీసు స్టేషన్ లో కేసు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఇక పోలీసులకి అయితే...అధికార పార్టీ నాయకులు ఏది చెబితే అదేనని చులకనభించారు. కేవలం మూడు నెలలనే... ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, మంత్రిగా పొంగూరు నారాయణ గెలవడం ఖాయమని... పోలీసులు కూడా జాగ్రత్తగా ఉండాలని సున్నితంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు ,మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ,43 వ డివిజన్ అధ్యక్షుడు జాకీర్, హయాద్ భాషా ,జహీర్,ముజాహిద్ ,రబ్బాని,ఉనేజ్, సీనియర్ న్యాయవాది నన్నే సాహెబ్, మూసిద్దిక్, ముసదీర్,47వ డివిజన్ ఇన్‌ఛార్జ్ గణేష్,వీరంమల్లుచంద్ర శేఖర్,రెహమాన్,మిని కష్ట,పల్లవోలు చంద్ర,44వ డివిజన్ అధ్యక్షుడు గుడి ఏడుకొండలు రెడ్డి ,ఇంచార్జ్ దర్శి హరి కృష్ణ,సైన్ ప్రెసిడెంట్ రియాజ్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం,మహేంద్ర రెడ్డి, సత్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ సాగుపై ఫిర్యాదు

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని దంపూరు గ్రామంలో ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసినా పట్టించుకోకుండా అక్రమంగా వరిసాగు చేస్తున్న వారిపై స్థానిక విఆర్ఒ సులోచనమ్మ శనివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దంపూర్ గ్రామంలో సర్వే నెంబర్‌లోని 10.64 సెంట్లు గ్రామకంఠం భూమి ఉంది. ఇందులో ఎవరు వరిసాగు చేయకూడదని రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులను జారీ చేశారు. అయితే ఈ బోర్డులను దిక్కరించి కొంతమంది వరునట్లు వేయడంతో ఫిర్యాదు చేసినట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి తహశీల్దార్ భానుప్రకాష్‌ను వివరణ కోరగా అది ప్రభుత్వమే ఇదివరకే బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. కొంతమంది ఇదివరకు సాగు చేసుకుంటున్న వాళ్లు సాగు చేసుకుంటామని తెలిపారు. పంట వెయ్యరాదని చెప్పామని, వినకుండా వరినాట్లు వేయడంతో స్థానిక విఆర్ఒ ఫిర్యాదు చేశారు. ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

కార్పొరేషన్‌లో ఏం జరుగుతుంది..

..-సమస్యలు పరిష్కరించ లేనప్పుడు ..సమావేశాలు లెందుకు..?
..-ప్రజల్లోకి వెళ్లలేక పోతున్నాం
..-సమస్యలపై ధ్వజమెత్తిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లు

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

కార్పొరేషన్ లో ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపడం లేదు. అధికారులకు ఫోన్ చేసిన స్పందించని పరిస్థితి నెలకొందని డిప్యూటీ మేయర్ రూపేంద్ర కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మందిరంలో మేయర్ స్రవంతి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్లు, వివిధ శాఖ డివిజన్ల కార్పొరేటర్లు సమస్యలపై ధ్వజమెత్తారు. కార్పొరేషన్ లో స్టోర్‌కు వేరే శాఖ అధికారిని నియమించడం మతల భేమిటో అర్థం కావడం లేదని డిప్యూటీ మేయర్ రూపేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వం నగర అభివద్ధికి కట్టుబడి ఉందని సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దష్టి పెట్టారన్నారు. పారిశుధ్య సమస్యను పరిష్కరించేందుకు విదేశాల నుంచి ఆధునిక యంత్రాలను తెప్పిస్తున్నామన్నారు. నగర ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు పోర్టు ద్వారా పరిశ్రమలకు నీరు అందించేందుకు త్వరలో చేపడతామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు 90 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్మికుల సిబ్బందిని పెంచేందుకు తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలని, షాదీఖాన్ అపరిశుభ్రంగా ఉండటంతో వివాహాలు చేసుకునేందుకు రావడంలేదని డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ తెలిపారు. అనంతరం 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సిబ్బంది ని పెంచాలని, డ్రెయినేజీ పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. ప్రజల్లో తిరిగితే తిడుతున్నారని సమస్యలు పరిష్కరించ లేనప్పుడు రాజీనామా చేయడం ఉత్తమమన్నారు. అదే కోవలో మరి కొంతమంది డివిజన్ల కార్పొరేటర్లు సమస్యలపై ధ్వజమెత్తారు. సమస్యలు తిష్టవేశాయని పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిని శుభ్రం చేసే నాధుడే లేరన్నారు. తాగునీటి సమస్య ఉందని కుళాయిలకు మురుగునీరు వస్తుందని తెలిపారు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితి మారలేదన్నారు. వీధులలో పందుల బెడద ఉందని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రెయినేజీ, మంచినీటి సమస్య, పారిశుధ్య సమస్యతో పాటు దోమల బెడదతో నగర ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. వారానికి రెండుసార్లు అయినా దోమల నివారణకు ఫాగింగ్ చేయాలన్నారు. హిందువుల శ్మశాన వాటిక పక్కనే డంపింగ్ యార్డ్ ఉండడంవల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని ఒక్కసారి చూడాలని కోరారు. ప్రజలకు సమస్యలు తీర్చకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కరించేందుకు అధికారులు కషి చేయాలని మేయర్ స్రవంతి తెలిపారు.

మాట్లాడుతున్న రూప్‌కుమార్‌యాదవ్

మాట్లాడుతున్న అచ్యుత్‌రెడ్డి

అసైన్డ్‌మెంట్ పట్టాలు అందజేస్తాం..

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని సర్కారు తోపులో ఉన్న ప్రభుత్వ భూమి అనుభవంలో ఉన్నవారికి అసైన్డ్‌మెంట్ పట్టాలు త్వరలో అందజేయనున్నట్లు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా భూమిని సాగు చేసుకుంట్టున్న వారికి అసైన్డ్‌మెంట్ పట్టాలు మంజూరి కోసం స్థానిక ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు 60మందికి పట్టాలి ఇవ్వగా మిగిలిన వారందరికీ పట్టాలు మంజూరు చేస్తామన్నారు. 335 ఎకరాలకు ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో ఎవరు అనుభవదారులు ఉంటారో వారందరికీ త్వరలో అసైన్డ్‌మెంట్ పట్టాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పట్టాలు పొందిన వారికి ప్రభుత్వం అందజేసే ప్రతిఒక్క పథకం వర్తిస్తుందన్నారు. అనుభవదారులు ఎవరైనా పేరు నమోదు చేయకుంటే స్థానిక విఆర్ఒ దగ్గర నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పట్టాల మంజూరుకు కృషి చేసిన ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి భవనమ్మ, వైసిపి మండల గౌరవ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ భానుప్రకాష్, రీసర్వే డిటి అజీజ్, విఆర్ఒ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న దృశ్యం

పరీక్షలకు హాజరయ్యేలా చూడాలి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కు అభ్యర్థులు నూరుశాతం హాజరయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్ సూచించారు. శనివారం శ్రీ సిద్దవర పు నారాయణ రెడ్డి ప్రభు త్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైతన్య కుమార్ ఎన్ఎం ఎంఎస్ పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మెటీరియల్ అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే ఎన్ఎంఎం ఎస్ స్కాల ర్షిప్ (నేషనల్ మీ న్స్-కమ్-మెరిట్ స్కీమ్) కింద ప్రతి నెల రూ.వెయ్యి స్కాలర్షి ప్ పొందే అవకా శం వుంటుంద ని చైతన్య కుమార్ చెప్పారు. ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలి పారు. పాఠశాల డైస్ కోడ్ ను ఉప యోగించి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వ పరీక్షల విభా గం అధికారిక వెబ్‌పోర్టల్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవి.ఇన్ లో లాగిన్ అయి ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్ష లకు హాల్‌టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పా రు. పాఠశాలల హెచ్ఎంలు, ఉ పాధ్యాయులు ఈ విషయ మై ప్రత్యేక చొరవ తీసుకోవాల ని వెంకట చైతన్య కోరారు. అంతే కాకుండా ఈ పరీక్షకు వి ద్యార్థులు నూరు శాతం హాజర య్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించా లని అయ న తెలిపారు. యూ త్ ఫర్ సేవా ఆధ్వర్యంలో ఈ పుస్తకాలను పంపిణీ చేసినట్లు వెంకట చైత న్య తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చైతన్య కుమార్ తో పాటు యూత్ ఫ ర్ సేవా సభ్యులు పంత్ర%శీ%గి అ మత్ కుమార్, బాబి భగత్, పైనం కోటేశ్వరరావు, ఉటుకూరు అవినాష్, ఉపాధ్యా యులు విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తో విష్ చేశారు.

మాట్లాడుతున్న అధికారి

వరి పంట సాగుపై అవగాహన

ప్రజాశక్తి-కలువాయి

మండల కేంద్రమైన మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ గ్రామ సచివాలయాల ఏఏఓలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో వర్షాభావం కారణం ఉన్నందువల్ల గ్రామాల్లో వరి పంటను సాగు చేయొద్దని రైతులకు అవగాహన కల్పించి అరుతడి పంటల సాగు పై మక్కువ చూపే విధంగా వారిని చైతన్య పరచాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్ వీఏఓలకు తెలియజేశారు. సందర్భంగా చెరువు లు, కాలువల కింద ఏయే పంటలు సాగు చేస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ...వర్షాధారంతో పండే పంటలను రైతులు సాగు చేసుకోవాలని చెప్పారు. వరి పంటలను సాగు చేస్తే నీరు వచ్చే అవకాశమే లేదని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భారత్ సంకల్ప యాత్రను జనవరి 9 నుంచి 18 వరకు గ్రామ రైతు భరోసా కేంద్రాలలో రైతులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ వ్యవసాయ అధికారులు, పాల్గొన్నారు.

కామాక్షితాయి మహాన్యాస రుద్రాభిషేకాలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ క్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా రేపు ఆదివారం ఉదయం స్వామివారికి మహాన్యాస రుద్రాభి షేకాలు. అమ్మ వారికీ నవవర్ణ పూజలు. గణపతి స్వామికి సుబ్రహ్మణ్యం స్వామికి అభి షేకలు పూజ కార్యక్రమాలు జరుగుతాయి. రేపు ఉదయం 8గంటలకు మల్లికార్జున స్వామి గంగ కామాక్షి అమ్మ వారు మొట్ట మొదటి సారిగా దేవస్థానం నుండి వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి ఊరేగింపుగా మంగళవాయిద్యాల మధ్య బయల్దేరుతారు.

మాట్లాడుతున్న జొన్నవాడ ట్రస్టు చైర్మన్

ప్రతి సమస్యకూ సత్వరమే పరిష్కారం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక ప్రతిసమస్యను సత్వరమే పరిష్కరించేలా అధికారులతో పర్యవేక్షిస్తామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో పలు తీర్మానాలను అజెండాగా, మరికొన్ని తీర్మానాలను టేబుల్ అజెండాగా సమర్పించారు. నగర పాలక సంస్థ అన్ని డివిజనుల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో ప్రవేశపెట్టిన అన్ని తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు తమ డివిజన్ల పరిధిలో ప్రస్తావించిన పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైను కాలువల పూడికతీత, దోమల నిర్మూలన, కుక్కలు, పందులు, పశువుల నియంత్రణతో పాటు స్థానిక సమస్యలను, వివిధ అంశాలను పరిష్కరించేందుకు కార్పొరేషన్ అధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, ఖలీల్ అహ్మద్, అన్ని డివిజనుల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కమిషనర్ వికాస్ మర్మత్, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న మేయర్

మాట్లాడుతున్న అధికారి

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలం చిన్నచెరుకూరు, ఇస్కపాలెం, తోటపల్లిగూడూరు రైతు భరోసా కేంద్రాల్లో శనివారం రైతులకు వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాలు జరిగియి. మండల వ్యవసా య శాఖ అధికారి వివి శిరీష రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏడిఏ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ రబీకి రైతులు స్వల్పకాలిక వరి రకాలను సూచించారు. నీటి యాజమా న్య పద్ధతులపై అవగాహన కలిగించారు. వరిలో నీటి యాజమా న్యం, నారుమడి యాజమా న్యం పద్ధతులు, అలాగే ప్రధా న పొలం తయారీ విధానం గు రించి తెలిపారు. డిసెంబర్ 15 వ తేదీ లోపల నార్లు పోసుకో వాలని ఆమె రైతులకు సూచిం చారు. స్వల్ప కాలిక రకాలైన ఆర్.ఎం. ఆర్-150 48, కె. ఎన్. ఎం 1368, ఎన్.ఎల్.ఆర్ 34440 సాగు చేసుకోవాలని రాజ్ కుమార్ తెలిపారు. తెలిపారు. నానో, డిఏపి ఆవశ్యకత ను, ప్రాము ఖ్యతను రాజ్ కుమార్ రైతులకు తెలిపారు. పిలక దశలో 2 సెంటీమీటర్ల నీరు, పూత ద శలో 5 సెంటీమీటర్ల నీరు పె ట్టాలని వ్యవసాయాధికా రి శి రీష రాణి తెలిపారు. నీరు వ ధా చేయ కుండా సద్వినియో గం చేసుకోవాలని ఎంఏఓ సూ చించారు. మండలంలోని అన్ని రైతు భ రోసా కేంద్రాలలో, విత్త నాలు, ఎరువులు కొరత లేకుం డా అందుబాటులో ఉన్నాయ ని శిరీష రాణి చెప్పారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ వ్యవ సాయ సహాయకులు ఎస్.డి షర్మిళ, పి. శివకు మార్, పి. వినీల్ రైతులు పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్డు

ప్రజాశక్తి వరికుంటపాడు

రోడ్డుపై ఉన్న ప్రమాదకరమైన గుంతల తోనే ఇబ్బందులు పడుతుంటే, ప్రస్తుతం కురుస్తున్న వానలకు బురదమయ మైన ఆ రోడ్డుపై నడవాలంటే భయాందోళనలకు గురుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని ఇసుకపల్లి మెయిన్ రోడ్డు నుండి నల్లబోతులవారిపల్లె గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలతో బురదమయంగా మారడ ంతో స్థానికులు విద్యార్థులు బడికి వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. నాయకులు అధికా రులు ఇకనైనా కళ్లకు గంతలు తీయాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలలో తట్టమట్టి కూడా పోసే నాథుడే లేరని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదే గ్రామంలో నుండి ప్రయివేటు పాఠశాలకు రోజూ విద్యార్థుల రాకపోకలు సాగుతు న్నాయి. గత మూడు రోజులుగా కురిసిన వర్షానికి నీరంతా నిలిచి దారి చిత్తడిచిత్తడిగా మారింది. అంతట బురదమయంగా ఆ రహదారిలోనే వాహనదారులు, పాదాచారులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్కడ జారిపడితే పరిస్థితేంటని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సురక్షితమైన మార్గం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అంబరాన్నంటిన ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చి నగరంలో పలు చర్చిలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. చర్చిలన్నీ పండగ కళను సంతరించుకు న్నాయి. విద్యు త్ దీపాల అలంకరణలో చర్చిలు శోభాయ మానంగా కాంతులు విరజి మ్మాయి. భక్తులంతా అర్ధరాత్రి నుంచే భక్తి శ్రద్ధలతో ఆరాధన వేడుకల్లో పాల్గొ న్నారు.

అవార్డు అందుకున్న 'చీదరాల'

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం హోసూరు లోని హోటల్ క్లరిస్టాలో వివిధ రాష్ట్రాలకు చెందిన సామాజిక సేవకులకు అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. నెల్లూరుజిల్లా దగదర్తి మండలంలోని నారాయణ పురం (దక్షణమిట్ట) కు చెందిన ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చీదరాల చెన్నయ్య గత 15 సంవత్సరాల నుండి చేస్తున్న సామాజిక సేవల్ని అభినందిస్తూ ముఖ్య అతిధులచే "డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డును" అందుకున్నారు. ఈకార్యక్రమంలో సినీ నటులు మంజుల, ఇంజనీర్ త్యాగరాజు, ఏక్త ఫౌండేషన్ ఫౌండర్ బసవ యోగి గురూజీ, రిటైర్డ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలపతి, సినీ నటులు, రచయిత మురళీమోహన్ రాజు, యోగీష్ కుమార్ తదితరులు పాల్గొని డాక్టర్ చీదరాల చెన్నయ్యను అభినందించారు.

జనసేన-టీడీపీ ఆత్మీయ పలకరింపు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:

నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు ఇంటికి సోమవారం జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరామిరెడ్డి 3వ డివిజన్ ఇన్‌ఛార్జ్ శ్రీకాంత్ తదితరులు వెళ్లారు. వారికి మామిడాల మధు ఆత్మీయ స్వాగతం పలికారు. తౌలుత శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనసేన - టీడీపీ కలయికలో భాగంగా ప్రతిరోజూ టీడీపీ నేతల ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుంది. పలు రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన - టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా అడుగులు వేద్దామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 3,4 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో చలికి నిద్రిస్తున్న వారికి రాత్రి 11గంటల సమయంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కావలిలోని రైల్వేస్టేషన్, ఆర్‌టిసి, పెద్దపవని బస్టాండ్, ట్రంక్ రోడ్డు, కలుగోలమ్మ గుడి, శివాలయం, ఉదయగిరి బ్రిడ్జ్‌లో ఉన్న నిరాశ్రయులకు లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ మట్లాడుతూ లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 7సంవత్సరాలుగా నిరాశ్రయులకు, పేదప్రజలకు దుప్పట్లు అందజేస్తున్నామన్నారు. చలికి వణుకుతూ నిలువ నీడ లేకుండా యాచన చేసి కావలి పట్టణంలో జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. కుల మత వర్గాలకతీతంగా నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా కషి చేసి తోటి వారికి సాయపడాలని కోరారు. సేవా కార్యక్రమంలో రెడ్ ఫీల్డ్స్ పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసిన రెడ్‌ఫీల్డ్స్ కరస్పాండెంట్ ప్రభావతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు తిరుమల, రాజేష్, రెడ్‌ఫీల్డ్స్ స్కూల్ విద్యార్థులు, బూడూరు అజయ్, ఖంబంశెట్టి శశాంత్ పాల్గొన్నారు.